
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 29 నవంబర్ 2023

## తెలంగాణ రాష్ట్రం...
## తెచ్చింది అభివృద్ధి చేసింది

**ముఖ్యమంత్రి కెసిఆర్**

: బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి.



వివరాలు 8లో

## భారీ జనం మధ్య...
## నీలం మధు ప్రచారం





వివరాలు 8లో

## మీ ఓటు...
## వృధా చేసుకోవద్దు..!

: మంత్రి హరీష్ రావు



వివరాలు 8లో

## బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల
## మాటలతో మోసపోకండి..!

బి జె పి పార్టీ ఎమ్మెల్యే మాధవ నేని రఘునందన్ రావు





వివరాలు 2లో

## పోలింగ్ సందర్భంగా...
# వేతనంతో కూడిన సెలవు



: జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర శాసన సభకు ఈ నెల 30 న పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 న గురువారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 29న కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ స్థానికంగా ఉత్తర్వులు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు,విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు నవంబర్ 29 మరియు 30 సెలవు దినంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# పూర్తైన ఎన్నికల బందోబస్తు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కేంద్ర పారా మిలటరీ దళాలతో పటిష్టమైన బందోబస్తు.
- అధునాతన సాంకేతిక ఉపయోగించి ఎన్నికల నిర్వహణ.
- జిల్లా అధికారుల సమన్వయంతో ఎన్నికలు నిర్వహిస్తున్నాం.
- ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

పోలీస్ కమిషనర్ సిపి శ్వేత



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని గజ్వేల్ పట్టణం కోలా అభిరామ్ ఫంక్షన్ హాల్లో ఎన్నికల నిర్వహణ కై రూట్ మొబైల్ అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సిబ్బందికి, పోలింగ్ కేంద్రం సిబ్బందికి, పోలీస్ అధికారులకు పటిష్టమైన బందోబస్తు ఈవీఎం, వివి ప్యాట్, రక్షణ బాధ్యతగా మంగళవారం రోజున సిపి శ్వేత దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 30 న జరుగుతున్ననీదున 1009 పోలింగ్ కేంద్రాలు వాటిలో క్రిటికల్/సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు (278), సాధారణ పోలింగ్ కేంద్రాలు (731), పోలింగ్ కేంద్రాలు సిద్దిపేట జిల్లాలో మరియు సరిహద్దు జిల్లాలైన కరీంనగర్, వరంగల్, మెదక్ జిల్లాలకు కొన్ని పోలింగ్ కేంద్రాలు కలసి ఉన్ననీదున ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణ గురించి (103) మొబైల్ పార్టీలు, (26) క్యూఆర్టి (క్విక్ రెస్పాన్స్ టీమ్స్), (06) స్ట్రైకింగ్ ఫోర్స్, (04) స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించినట్లు తెలిపినారు.

వివరాలు 2లో

# నా చివరి కట్టేకాలే వరకు మీతోనే ఉంటా..

కంటతడి పెట్టిన బి ఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్..



సంగారెడ్డి మేజర్ న్యూస్ : నాకు ఆరోగ్యం బాగా లేనప్పుడు నేను బతుకుతనో చనిపోతానో అన్న పరిస్థితిలో నా కోసం మీరు అందరుఆలయంలో ,చర్చిలో ,మసీదులో ప్రార్ధనలు చేశారు... మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేనిదని బాగోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు.ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఐటిఐ నుంచి గంజీ మైదానం వరకు గులాబీ శ్రేణులు బైక్ ర్యాలీ , పాదయాత్ర నిర్వహించారు ...ర్యాలీలో చింతా ప్రభాకర్ , ఎర్రోళ్లశ్రీనివాస్ పాల్గొన్నారు ప్రచార రథం పైనుంచి చింత ప్రభాకర్ ప్రజలకు అభివాదం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు . తదనంతరం గంజి మైదాన్ వద్ద చింతా ప్రభాకర్ మాట్లాడుతూ .. మీరు చూపిస్తున్న ప్రేమ అభిమానానికి ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేనిదని అన్నారు. నాకు ఇది చివరి అవకాశం... నా చివరి కట్టే కలేంతవరకు మీ మధ్యలోనే ఉంటానని కంటతడి పెట్టుకున్నారు.. చింతా ప్రభాకర్ కంట తడితో గులాబీ శ్రేణులు జై సిపి అంటూ నినాదాలతో గంజి మైదానం హోరెత్తించారు. మీకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో శయాశక్తులు కృషి చేస్తానని.. మీరే నా బలం మీరే నా బలగం ... ఆరోగ్యం ...దైర్యం .. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు...



# పూర్తైన ఎన్నికల బందోబస్తు

మొదటిపేజీ తరువాయి...



సిద్దిపేట కమిషనరేట్ లో ఉన్న అధికారులు, సిబ్బంది, జిల్లా స్థానిక సాయుధ బలగాలు, జిల్లా హోంగార్డులు, మొత్తం (985), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వివిధ జిల్లాల నుండి ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు, రైల్వే పోలీసులు మొత్తం (850), 3 కేంద్ర బలగాలు సిఆర్పిఎఫ్/ఎస్ఎస్బి/ ఝార్ఖండ్ రాష్ట్రం ఆర్మడ్ ఫోర్స్, అధికారులు మరియు సిబ్బంది. మొత్తం (797), మొత్తం (2632) మంది అధికారులు సిబ్బందితో అసెంబ్లీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఓటర్లు ప్రజాప్రతినిధులు ఎన్నికల నియమాలు పాటించవలసిందేనని స్పష్టంచేశారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓట్లు వేయడానికి సమస్యాత్మకమైన పోలింగ్ బూత్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రిటికల్/సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినీదని, ప్రతి పోలింగ్ కేంద్రానికి వెబ్ కాస్టింగ్ చేయడం జరిగిందని, నిఘా గురించి ప్రతి పోలింగ్ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ పూర్తి చేశామని అన్నారు. జియో ట్యాగింగ్/ వెబ్ కాస్టింగ్ వల్ల ఏ పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉంది అక్కడ ఉన్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీస్ కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారులు నేరుగా పరిశీలించే అవకాశం ఏర్పడుతుందని, దీనివల్ల పోలింగ్ కేంద్రంలో ఏదైనా సంఘటన జరిగితే సత్వరమే పోలీస్ యంత్రాంగం అక్కడికి చేరుకొని తగు చర్యలు చేపడుతుందని తెలిపారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కమిషనరేట్ పరిధిలోని అన్నీ బార్డర్ పిఎస్ పరిధిలల్లో స్టాటిక్ సర్వే లెన్స్ టీమ్స్ (12), చెక్ పోస్టులను ఏర్పాటు చేసి జియో ట్యాగింగ్ చేయడం జరిగినదని చెప్పారు. చెక్ పోస్ట్ లు 24 లీ 7 నిరంతరాయంగా వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపినారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మోడల్ కోడ్ కండక్ట్ టీమ్స్ (26), లైన్స్ వాట్ టీమ్స్ జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ (12) టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగినీదని, వీడియో సర్వేలెన్స్ టీమ్స్ ను నియోజకవర్గానికి ఒకటి చొప్పున 4 లుగు టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగినదని, రెవిన్యూ సిబ్బంది తో కలసి సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి మరియు కేంద్ర బలగాలకు పోలింగ్ ముందు రోజు, పోలింగ్ నాడు, పోలింగ్ తర్వాత నిర్వహించవలసిన విధుల గురించి అవగాహన కల్పించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట జిల్లాలో 144 సెక్షన్ అమలు సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల30 నాడు ఉన్నందున, సిద్దిపేట జిల్లా పరిధిలో ఎన్నికలు జరిగే గ్రామాలలో పట్టణాలలో, మండలాలలో, పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఈ నెల 28 న 5 గంటల నుండి వచ్చే నెల 01సాయంత్రం 5 గంటల వరకూ 144 సి.ఆర్.పి.సి సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ (అగఎఉఎఒ) యాప్ ఎన్నికల పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసిన, ఎలాంటి నేరపూరిత చర్యలకు దిగిన, ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని ఫోటోలు వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలింగ్ కు 48 గంటల ముందు రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ సంక్షిప్త సందేశాలు ఎస్ఎంఎస్, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ సందేశాలు పంపే వారిపై, దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల నియమావళి ఎవరైనా ఉల్లంఘిస్తే, ఎన్నికల సమయంలో ఏ చిన్న సంఘటన జరిగినా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667306, మరియు సమాచారం డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని అన్నారు. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలు ప్రజా ప్రతినిధులు సహకరించాలని సూచించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు వేయడానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినా మని తెలిపినారు. ప్రజలు యువకులు యువతులు ఓటు వేసేటప్పుడు ఓటు యొక్క విలువను గుర్తుంచుకొని ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి, ఎందరో మహానుభావుల త్యాగఫలం,ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ అవతరించిందని గుర్తుంచుకొని నచ్చిన మెచ్చిన వ్యక్తులకు ఓటు వేయాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం సూచించారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మాటలతో మోసపోకండి..!

బి జె పి పార్టీ ఎమ్మెల్యే మాధవ నేని రఘునందన్ రావు

మొదటిపేజీ తరువాయి...

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీల మాటలకు మోసపోవద్దని బి జె పి పార్టీ ఎమ్మెల్యే మాధవ నేని రఘునందన్ రావు అన్నారు.మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్ షోలో పాల్గొని తెలంగాణా తల్లి విగ్రహాము వద్ద మాట్లాడారు.కెసిఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రము ఎంతో వెనక బడి పోయిందని అన్నారు.కెసిఆర్ కుటుంబ పాలన లో దోపిడీ దొంగల రాజ్యంగా .మారిందన్నారు ఈ దుబ్బాక లో ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సిద్ది పేటలో పబ్బులు కావాలట అని హరీష్ రావును అడుగుతున్నాడు.ఉద్యోగాలు లేవు నియామకాలు లేవు అని ప్రశ్నించారు ఇక్కడ ఏమి అభివృద్ధి చేశాడో తెలుసా అన్నారు. ఇక్కడి ప్రాంత నిధులను సిద్ది పేట కు తీసుకుపోయారు.దళిత ముఖ్యమంత్రి నిచేసాడా దళిత బందు ఇచ్చారా కెసిఆర్ కే టి ఆర్ మాటలకు హద్దే లేదు కవితక్క వస్తది మా అక్కలు బతుకమ్మ అడి పంపిస్తారు. బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీల మాటలకు మోసపోకుండా కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమములో సుభాష్ రెడ్డి బాలేష్ గౌడ్ దళిత నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్‌కి జై కొట్టిన లక్ష్మాపూర్ కుల సంఘాలు

- కేసీఆర్ కే ఓటేస్తామంటూ ఏకగ్రీవ తీర్మానాలు
- ఏ పార్టీకి మద్దతు ఇచ్చేది లేదని తేల్చిచెప్పిన సభ్యులు
- గ్రామ సర్పంచ్ కి తీర్మాన పత్రాల అందజేత



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ముస్లిం, గౌడ, పద్మశాలి కుల సంఘాలు బీఆర్ఎస్ పార్టీకి కి జై కొట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కే ఓటేస్తామంటూ ముస్లిం, గౌడ, పద్మశాలి కుల సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ ఏకగ్రీవ తీర్మాన పత్రాలను మంగళవారం గ్రామ సర్పంచ్ కొల్చేల్మె స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకే మా పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఇతర ఏ పార్టీలు వారి దగ్గరికి వచ్చినా ఓటేసేది లేదని, మద్దతు ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే నిర్వాసితులందరికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని దేశానికే దిక్సూచిగా మరాయన్నారు. మళ్ళీ కేసీఆర్ గెలిస్తేనే తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధిని సాధిస్తుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని వ్యాఖ్యానించారు. కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతకింది స్వామి, నాయకులు చెన్న యాదగౌడ్, దావత్ శ్రీనివాస్, తిగుళ్ళ జనార్ధన్, కొల్చేల్మె కరుణాకర్, పిట్ల మల్లేశం, నిమ్మరాజు శంకర్, మొహమ్మద్ పాషా, మొహమ్మద్ హస్సేన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# భారాసను ఓడించండి

- ఇందిరమ్మ పాలనలో పేదలకు అభివృద్ధి
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు సంక్షేమ పథకాలు
- జహీరాబాద్ రోడ్ షోలో ప్రియాంక గాంధీ



జహీరాబాద్/సంగారెడ్డి, మేజర్ న్యూస్ (ప్రతినిధి): తెలంగాణలో అభివృద్ధి జరుగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, ఇందిరమ్మ పాలనలో ప్రతి పేదవారికి ఇండ్లు, నిరు పేదలకు భూమి ఇచ్చి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ప్రియాంక గాంధీ అన్నారు. మంగళవారం జహీరాబాద్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులలో భారాస ప్రభుత్వం కమిషన్లు దండుకుందని, కర్ణాటక, ఛత్తిస్గడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు పోయిన, కానీ తెలంగాణకు వస్తే సొంత ఇంటికి వచ్చిన వచ్చినట్టు అనిపిస్తుందని, మీ కళలను కాంగ్రెస్ పార్టీ సహకారం చేసింది. రాజస్థాన్ లో ఎట్లయితే 2లక్షల ఉద్యోగాలు కల్పించామో అలాగే తెలంగాణలో కూడా కల్పిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరు ఒక్కటే, వారి ఆలోచనలు ఒక్కటే పైసలతో రాజకీయం చేస్తున్నారని, మీకు రాత్రి పగలు పనిచేసే కాంగ్రెస్ పార్టీ కావాలా..? లేక భ్రష్టు పట్టిన ప్రభుత్వాలు కావాలా..? బాయ్ బాయ్.. కేసీఆర్ మార్పు కావాలి-కాంగ్రెస్ రావాలి ప్రియాంక గాంధీ అన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ కాంగ్రెస్ ఏమ్మెల్యే అభ్యర్థి ఏ. చంద్రశేఖర్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలోని రోడ్లు, డ్రైనేజి అభివృద్ధి చేస్తామని హామిచ్చారు. కోహిర్ మండలం ఒక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని, కోహిర్ ప్రాంతంలో అల్లం, ఆలుగడ్డల కోసం కోల్డ్ స్టోరేజ్ ల ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. న్యాల్కల్, ఝరాసంగం మండలలో పత్తి ఎక్కువ పండుతుందని, కాబట్టి స్పిన్నింగ్ మిల్లు ఏర్పాటు చేస్తామని, ముస్లిం, దళితులు అన్ని వర్గాల వారికి న్యాయం జరిగే విధంగా అభివృద్ధి పథకాలు అందిస్తామన్నారు. ఇందిరాగాంధీ ప్రతిరూపమైన ప్రియాంక గాంధీ వచ్చారని, ఇందిరాగాంధీ కాలంలో మన ప్రాంతం ఎలాగైతే అభివృద్ధి చెందిందో, మళ్ళీ కాంగ్రెస్ హయాంలో గ్యారంటీలను అందిస్తామని భరోసా కల్పించడానికి ప్రియాంక గాంధీ వచ్చారని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలో చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల టీమ్‌ల కేటాయింపు ప్రక్రియ పూర్తి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల విధుల్లో భాగంగా పోలింగ్ టీమ్ లను (పి ఓ, ఏ పి ఓ,ఓ పి ఓ లు) మూడవ ర్యాండమైజేషన్ పక్రియ ద్వారా ఎన్నికల పరిశీలకుల సమక్షంలో పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేప ధ్యంలో ఈనెల 30వ తేదీ జరిగే పోలింగ్ కు సంబంధించి పోలింగ్ కు అవసరమైన పోలింగ్ అధికారులను, సిబ్బంది టీమ్ లను ఐదు నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు కేటా యించినట్లు తెలిపారు. థర్డ్ రాండ మైజేషన్ ప్రక్రియ ద్వారా టీమ్స్ కేటాయింపు జనరల్ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఐదు నియోజక వర్గాలలో ప్రత్యేక మహిళా పోలింగ్ కేంద్రాలు, పి.డబ్ల్యూ.డి, యూత్ మేనేజ్మెంట్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అబ్జర్వర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్ కుమార్, నాజీమ్ జై ఖాన్, అదనపు కలెక్టర్ మాధురి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి విజయ్ కుమార్, బిసి సంక్షేమ అధికారి జగదీశ్ ,ఎన్ఐసి డిఐఓ విద్యాసాగర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పై ఉన్న శ్రద్ధ దుబ్బాక పై మంత్రికి ఎందుకు లేదు

- దివంగత రామలింగారెడ్డిని వంచించింది హరీష్ రావే.
- బీసీ ముఖ్యమంత్రి గురించి ముదిరాజుల ఆలోచించాలి.

**: దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు**



చేగుంట: మేజర్ న్యూస్:- మెదక్ నియోజకవర్గంపై, ఆ ఎమ్మెల్యే పై మంత్రి హరీష్ రావు కున్న శ్రద్ద ,తన జిల్లా నియోజకవర్గమైన దుబ్బాకపై ఎందుకు లేదని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రశ్నించారు .మంగళవారం చేగుంట మండలంలోని వివిధ గ్రామాల నుండి వేలాది బైకులతో బిజెపి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి, మండల కేంద్రమైన చేగుంట గాంధీ చౌరస్తా వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించే ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తన ప్రక్కనున్న దుబ్బాకపై చూపించకపోవడానికి గల ఆంతర్యమేమిటో ప్రజలకే అర్థం కావాలన్నారు .నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్ని విన్నపాలు చేసిన పట్టించుకోకుండా నియోజకవర్గ అభివృద్ధిని హరీష్ రావు అడ్డుకున్నాడని ఆయన ఆరోపించారు .ప్రతి ఎన్నికలలో హరీష్ రావు చేగుంటకు వచ్చి ఎన్నో బూటకపు హామీలు ఇచ్చి తుంగలో తొక్కారన్నారు. రామలింగారెడ్డి ఎమ్మెల్యేగా బతికున్నంత కాలం ఒక్క పని కూడా చేయకుండా చేసిన మంత్రి ఎన్నికలు వచ్చాయని మళ్లీ బూటకపు హామీలతో చేగుంటకొచ్చాడు అన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కొలువులు ఇస్తానని, ఆ బంధు ,ఈ బంధు ఇస్తానని నమ్మబలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ కొలువునే ఈ ఎన్నికలలో ప్రజలు ఊడగొట్టాలని పిలుపునిచ్చారు. 9 ఏళ్లుగా ఎంపీగా ఉండి దుబ్బాక నియోజకవర్గం పట్టించుకోని కొత్త ప్రభాకర్ రెడ్డి గెలిస్తే ఏదో చేస్తానని చెప్పడం సిగ్గుచేటు అన్నారు .మండల నాయకుల, ప్రజాప్రతినిధుల, నియోజకవర్గంలోని గ్రామాల పేర్లు కూడా తెలియని ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయడమే విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ముదిరాజులకు ఒక్క స్థానం ఇవ్వని కేసీఆర్ సర్కార్ను బొంద పెట్టాల్సిన అవసరం బలహీనవర్గాలైన ముదిరాజులపై ఉందన్నారు. 55 శాతం బీసీలు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించిన భారతీయ జనతా పార్టీ కి చెందిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. దుబ్బాక ఒక కన్ను ,సిద్దిపేట ఒక కన్ను అని చెప్పి హరీష్ రావు రెండు కళ్ళు మెదక్ మీద ఎందుకు ఉంచుతాడో ,అందులోని ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. పనిచేయని దద్దమ్మలు, చవటలు రఘునందన్ రావు ఏమి చేశాడని ప్రశ్నించడమే విడ్డూరంగా ఉందన్నారు .171 ఓట్లతో గెలిచిన కేటీఆర్ కూడా తనను విమర్శించడం నేను విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. రెడ్డిపల్లి బ్రిడ్జి రఘునందన్ రావు మంజూరు చేయించలేదని, తానే చేశానని చెప్పుకుంటున్న మంత్రి మెదక్ రోడ్డున గల రైల్వే గేట్ పై బ్రిడ్జ్ నిర్మాణాన్ని ఎందుకు చేయడం లేదో తెలపాలన్నారు .మంత్రి హరీష్ రావు ,9 సంవత్సరాల ఎంపీ చేగుంటకు డిగ్రీ కళాశాల ఎందుకు మంజూరు చేయించలేదని ప్రజలు నిలదీయాలన్నారు .18 రాష్ట్రాలలో బిజెపి ముఖ్యమంత్రులు ఉన్నారంటే ఆ పార్టీ కార్యకర్తల అంకితభావమేనని అన్నారు. భారత్ మాతాకీ జై అన్న నినాదాలతో గాంధీ చౌరస్తా ప్రాంగణం మారుమొగింది. ప్రచారానికి చివరి రోజు కావడంతో బిజెపి కండువాలు తీసుకొని వెళ్లిపోవాలని కార్యకర్తలకు సూచించారు. ట్రాఫిక్ క్లియర్ చేయడంలో తానే పోలీసుల వ్యవహరించి ప్రజలకు సహకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చింతల భూపాల్, సీనియర్ నాయకులు వెంగళరావు, వైస్ ఎంపీపీ రామచంద్రం, గొల్లపల్లి సర్పంచ్ ఎల్లారెడ్డి ,రెడ్డిపల్లి ఎంపీటీసీ శంభుని రవి ,నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద కృష్ణ ,మాజీ ఎంపీపీ పాండు ,మాజీ సర్పంచులు రఘువీర్రావ్, బాలచందర్ ,జగన్ గౌడ్, అంజా గౌడ్ ,మాజీ ఎంపీటీసీ హరిశంకర్ ,బిజెపి నాయకులు కొండి స్వామి ,రామస్వామి, మహేష్ ,నదీమ్ హసన్ హలీ, రతన్ సింగ్ ,నాగరాజు ,సాయి ప్రసాద్ తో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తం

- కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు
- పెయింటింగ్ అసోసియేషన్ నుంచి 3వందల మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక



మెదక్ మేజర్ న్యూస్: మెదక్ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించి మెదక్ ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ మండల అధ్యక్షుడు శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాచవరం లోని ఓ గార్డెలో పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శివ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. రోహిత్ ను గెలిపించుకుంటామని బీఆర్ఎస్ బీజేపీల అభ్యర్థులను నమ్మబోమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రోహిత్ రావు మాట్లాడుతూ... పదేళ్లుగా పద్మ అబద్ధపు మాటలు చెప్పారని.. మెదక్ కు ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆ రోజు చెప్పిన మోసపు మాటలు మళ్ళీ చెబుతున్నారన్నారు. మెదక్ వెనుక బాటుకు కారణమైన పద్మకు ఇంటిబాట తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తారన్నారు. తనకు బలం, బలగం పార్టీ కార్యకర్తలు అని చెప్పారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయనని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంగ మోహన్ గౌడ్ ,శ్రీనివాస్ చౌదరి, ప్రశాంత్ రెడ్డి, , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో బిఆర్ఎస్ భారీ ర్యాలీ

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతుగా ఆ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఐటిఐ నుంచి గంజి మైదానం వరకు బైక్ ర్యాలీ జరిపించారు. ఈసారి ఎన్నికల్లో చింతా ప్రభాకర్ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించిన బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కౌడిపల్లి మండల కేంద్రంలో గడపగడపకు ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి





కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, కేంద్రమైన కౌడిపల్లి లో మంగళవారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి తో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బిఆర్ఎస్ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. .గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు అన్ని రంగాల ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించడం జరిగిందన్నారు ఈసారి ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు బిజెపి కాంగ్రెస్ వాళ్ల మాయ మాటలు నమ్మి ఓటేస్తే చీకటి రాజ్యం వస్తుందని ఆయన ఎద్దేవ చేశారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి సునీత రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల నరసింహారెడ్డి ఎంపీటీసీ కాలేరు మంజుల శివాంజనేయులు పిఎసిఎస్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి మాజీ సి డి సి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, మండలం పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రం దుర్గ గౌడ్, కౌడిపల్లి ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు బుజరంపేట్ మల్లేశం, వార్డు సభ్యులు,ఉడుత రాజు గుప్తా, తిరుమలేష్ ,బర్ల కృష్ణ ,నాయకులు శెట్టయ్య,పెంటగౌడ్,మురళి నాయక్,

# ఘనంగా నిర్వహించిన బైక్ ర్యాలీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంగాపూర్ నుండి రాయికోడ్ చౌరస్తా వరకు జై సిడిఆర్ అంటూ విధానాలు చేసుకుంటూ ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ కార్యక్రమంలో విచ్చేసి బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం జరిగింది అని మండల కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు అంజయ్య తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ అధికారంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీనే ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు అందోల్ నియోజకవర్గం లో దామోదర్ రాజనర్సింహ గెలుపు కాయం అని తెలిపారు అంతకముందు పార్టీ జెండా ఊపి ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు అంజయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు , మండల యూత్ అధ్యక్షుడు అవుసలి ప్రభాకర్ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులకు చెట్టు పన్ను రద్దు చేసిందిటిఆర్ఎస్ ప్రభుత్వమే

- గౌడ ఎప్పుడు నా వెంటే ఉన్నారు : ఎమ్మెల్యే మదన్ రెడ్డి.
- రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు.. పల్లె లక్ష్మణ్ గౌడ్.



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : గౌడ కులస్తులకు చెట్టు పన్ను రద్దు చేసిందని టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే మదన్ రెడ్డి గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ అన్నారు నర్సాపూర్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నాడు గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడుతూ 13 కళ్ళు సొసైటీలను జరిపించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కిందని అన్నారు గౌడ సోదరులు ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన 20 కోట్ల రెంటల్సును మాఫీ చేశారని గుర్తు చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వర్ధంతిని అధికారికంగా నిర్వహించి గౌడ కులస్తుల ఆత్మగౌరవాని కాపాడారని అన్నారు హైదరాబాద్ నడి ఒడ్డున నీరాకేర్ ఆఫ్ గీత కార్మికుల కు గీతా బీమా కోకాపేటలో గౌడ ఆత్మగౌరవ భవనం కోసం ఐదు కోట్ల రూపాయల నిధులు ఇచ్చారని వైన్స్ నిర్వహణలో 15% రిజర్వేషన్ కేటాయించారని తెలిపారు ఎత్తయిన తాటిచెట్టు ఎక్కి జారిపడి మరణించిన వారికి బీహార్ రాష్ట్రం నుండి కొట్టి తాటి జాతి మొక్కలను ముఖ్యమంత్రి కేసీఆర్ తెప్పించాలని అన్నారు గౌడ సోదరులకు గౌడ సోదరులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు టిఆర్ఎస్ నాయకులు సింగయ్యపల్లి గోపి కొంతంపల్లి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ నాగరాజుగౌడ్ రాకేష్ గౌడ్ గ్రామాలకు చెందిన గౌడ కులస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భావితరాల స్ఫూర్తి... ప్రధాతకు ఘన నివాళి..!



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: సమసమాజ స్థాపనలో బావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే అని బీఆర్ఎస్ నాయకులు, ఆర్.టి.ఐ.పి.సి జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ కాముని ఉమేష్ చంద్ర, వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యతో కలిసి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందించాలని, విద్యా ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ,ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పూలే భావించారన్నారు. అంటరానితనం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాలు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే మహాత్మ జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పానుగంటి రమేష్ ,సాదక్ ,బైండ్ల సుధాకర్ ,మేడోజూ దుర్గా చారి , ఇట్టబోయిన శేఖర్ ,పూసల మహేష్ ,కొలను రఘువర్మ, గుడిమల్ల రాజలింగం, రెడమేనా స్వామి, దయ్యాల మల్లేష్ ,బంక పోచయ్య, మన్నె ఆనంద్ పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేటలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూపాల్ రెడ్డి ప్రచారం



ఎద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గ వి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి భూపాల్ రెడ్డి బస్టాండ్ నుండి పురవీధుల గుండా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. బి ఆర్ ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన ప్రజలకు వివరించారు.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని ప్రజలు ఆశీర్వదించి మరోసారి గెలిపించాలని ఆయన అన్నారు... ఈ కార్యక్రమంలో కేంద్రపుట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రానీ శ్రీనివాస్ గౌడ్ .. ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మురళి పంతులు. నాయకులు వేణుగోపాల్ గౌడ్ సుభాష్ గౌడ్.. తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం

- బ్రహ్మరథం పట్టిన స్థానిక ప్రజలు
- ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కొలన్ బాల్ రెడ్డి, వి.వేణు పాల్ రెడ్డి
- మా ఓటు కారుకే అని అంటున్న బొల్లారం మున్సిపల్ కాలనీ ప్రజలు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి మద్దతుగా కొలన్ బాల్ రెడ్డి, వి. వేణు పాల్ రెడ్డి స్థానిక నాయకులతో గూడెం మహిపాల్ రెడ్డి కి మద్దతుగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు.బొల్లారం లోని హనుమాన్ టెంపుల్ నుంచి 3వ వార్డ్, పలు వార్డులలో గడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ నుంచి మూడో వార్డు వరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అడుగుఆడుగునా బొల్లారం మున్సిపల్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు మూడో వార్డు ప్రజలు కాలనీవాసులు ,కొలన్ బాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గూడెం మహిపాల్ రెడ్డి ని భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాదించుతీరుతామని ఆమె ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, స్థానిక కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి,బి.బి.సంధ్య జైపాల్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్,రాధ పరుశురాం, సతీష్, ప్రభు నాయక్,శ్రీనివస్ రాజు, రియాజ్, విజయ్ రెడ్డి, అన్వర్, పుండరీకం,నగేష్, రత్నం,శేషారెడ్డి, వీరారెడ్డి,పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారంలోకి రాని పార్టీలకు ఓటు వేస్తే వృధా


## : మంత్రి హరీష్ రావు



చేగుంట :మేజర్ న్యూస్:- తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేని భారతీయ జనతా పార్టీ ,కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు ఓట్లు వేస్తే వృధాగా పోతాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. మంగళవారం చేగుంట మండలం వడియారం గ్రామం నుంచి చేగుంట గాంధీ చౌరస్తా వరకు మెదక్ ఎంపీ, దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ పార్టీ అని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం తద్యమన్నారు. అవినీతి కాంగ్రెస్ 60 ఏళ్లుగా తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని, వారికి అధికారం వస్తే మళ్లీ దోపిడీ చేయడం మొదలు పెడతారని అన్నారు. రాష్ట్రంలో ఒకటో, రెండు సీట్లు గెలిచే బిజెపితో ఒరిగేదేమీ లేదన్నారు .బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు అబద్ధపు హామీలతో గెలిచాడని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు బిజెపి, కాంగ్రెస్ లను తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగితే ప్రజలు సంక్షేమ బాటలో పయనిస్తారన్నారు అసాధ్యమైన ఎన్నో హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని దుయ్యబట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నిధులు ఇవ్వకుండా రాష్ట్రాన్ని ఇరకాటంలో పెట్టిందన్నారు. అందుకే ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించి ,దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలన్నారు. సిద్దిపేట తరహాలో దుబ్బాకను అభివృద్ధి చేసే బాధ్యత తనది అన్నారు .తండ్రి పేరు చెప్పుకొని వచ్చే చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలిచినా చేసేదేమీ లేదన్నారు.

బిజెపి, కాంగ్రెస్ అసంబద్ధపు మాయమాటలను నమ్మొద్దన్నారు .చేగుంట మండలంలో ఐదువేల ఇండ్లు కట్టించే బాధ్యత తనదేనన్నాడు. అధికారం చేపట్టగానే పేద ప్రజల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మారుస్తామన్నారు ప్రభుత్వ దవఖానాలు ఈనాడు ప్రజలందరూ స్వతంత్రంగా చికిత్సలు చేసుకునేందుకు అణువుగా తయారయ్యాయి అన్నారు. చేగుంటకు డిగ్రీ కళాశాల మంజూరితో పాటు మహిళా సంఘ భవనాలను నిర్మిస్తామన్నారు .మైనార్టీలకు షాదీ ఖానా నిర్మించి ఇస్తామన్నారు .కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ,జెడ్ పి టి సి ముదాం శ్రీనివాస్ ,చేగుంట సర్పంచ్ మంచు కట్ల శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ తనిషా, మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రాజిరెడ్డి ,ఎర్ర యాదగిరి, రవి ,సాబీర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీకదీపోత్సవం



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ తున్కి నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి ఈవో మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు కార్తీకదీపం లో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించారు భగవన్నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు మాజీ సర్పంచ్ బండ సాయ గౌడ్ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి ఆలయ కమిటీ డైరెక్టర్లు స్వామి దొంతుల దుర్గయ్య రవి సాగర్ సంతోష్ శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ కుందన్ శేఖర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం నాయకులు శంకర్ వార్డ్ మెంబర్లు మధు గౌడ్ ప్రవీణ్ గౌడ్ పెద్దలు చిన్నలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అమ్మను నమ్ముకో ఆశీస్సులు అందుకో

-రేణుక మాతాను దర్శించుకున్న అయ్యప్ప స్వాములు.

-వైభవంగా రేణుకా మాతాకు అభిషేకం.



కొల్చారం. సూర్య మేజర్ న్యూస్ : రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులే కోటి సంపదలతో సమానమని పాల్వంచ మాదవి రామకృష్ణ గౌడ్, స్వరూప భూమాగౌడ్ దంపతులు అన్నారు. అమ్మను నమ్ముకుని ఆశీస్సులు తీసుకోని చేసిన పనులు సత్ఫలితాలనుస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ద్వితీయ వార్షికోత్సవము అనంతరం 52 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మాదవి రామకృష్ణ గౌడ్, స్వరూప భూమగౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన వితరణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా రాజగౌడ్ , ఎంపీటీసీ అరుణ కృష్ణగౌడ్ , సొసైటీ చైర్మన్ నాగురిమనోహర్, రామకృష్ణ గౌడ్, రామాగౌడు,దుర్గ ప్రసాద్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్ ,పాపగౌడ్ ,శ్రీనివాస్ గౌడ్ ,సత్యనారాయణగౌడ్,జీవ, సంతోష్ ,అయ్యప్ప స్వాములు ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# పోలింగ్ రోజు, పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలి

## : జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికలు 2023 , ఎన్నికల నియమావళి అమలులో బాగంగా సోమవారం కలెక్టర్ విసి ఛాంబర్ లో రెండు నియోజక వర్గాల , ఆర్ ఓ లు ,అధికారులతో సమావేశం నిర్వహించారు.అంతరం ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ లో సౌకర్యాలు కల్పించాలని,పోలింగ్ సామగ్రి సరఫరా,పోలింగ్ సిబ్బంది కి సౌకర్యాలు , భోజనాలు , వెబ్ క్యాస్టింగ్ సీసీ కెమెరా వీడియో రికార్డ్, సెక్యూరిటీ, సౌకర్యాలు కల్పించాలని,మెదక్ నియోజక వర్గంలో 274 పోలింగ్ కేంద్రాలు , 28 సెక్టార్ లు,ఒక సెక్టార్ కి ఒక కౌంటర్ ఏర్పాటు చేశామని , నర్సాపూర్ నియోజక వర్గం లో 305 పోలింగ్ కేంద్రాలు,30 సెక్టార్ లు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలోని సెక్టార్ అధికారితో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతంపై ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని, పోలింగ్ ప్రక్రియ పై ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారుల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ అనంతరం ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంపూర్ణ మద్దతు ఉంది

## రఘునాథ్ యాదవ్‌తో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ్ నగర్,బావు నగర్,నెహ్రూ నగర్ లలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్ తో కలిసి బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చే ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తేనే అన్ని రంగాలలో అభివృద్ధి చెంది అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు.ప్రజలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారెంటీలు వివరించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలకు ప్రజలలో మంచి స్పందన లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి అన్నీ వర్గాల నుంచి మద్దతు తెలియజేస్తున్నారని గెలువు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాల్సింది గా అభ్యర్థించారు.



# ఒక్క అవకాశం ఇవ్వండి.. ప్రజలకు సేవ చేస్తా

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : టికెట్ అనౌన్స్మెంట్ అయినా రోజు నుండి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఒక్క అవకాశం ఇవ్వండి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తా అని, పిలువు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జగద్గిరిగుట్ట బస్ స్టాప్ వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ అందరి సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గారెంటీలను గురించి వివరించి వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వారు హన్మంత్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ ప్రెసిడెంట్ గణేష్ , ఏసురత్నం, నరేందర్ రెడ్డి, వరమ్మతో పాటు కాంగ్రెస్, సీపీఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**300 మందితో భారీ బైక్ ర్యాలీ :** ప్రచారానికి చివరిరోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో 300 మందితో బైక్ ర్యాలీని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన తవిడబోయిన గిరిబాబు



ఉప్పల్ మేజర్ న్యూస్ : మంగళవారం నాడు రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్ కాలనీలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి కి ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం చేసిన రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తవిడబోయిన గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి చారి, అబ్దుల్ మతీన్, వహీద్, బెజ్జం యాదగిరి, మేంగ రవి, పబ్బు గణేష్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు

# అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం మద్దతు

### ఏ.రాజేశ్వర్ యాదవ్




హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఏ.రాజేశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశామని వెల్లడించారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రములో కూడా లేని బి.సి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వము అమలు చేస్తునందున నవంబర్ 30వ రోజు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బి.సి ల మద్దతు బిఆర్ఎస్ పార్టీకే అన్నారు.బి.సిల అభివృధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నమ్ముతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సీనియర్ నాయకులకు అపాయింట్మెంట్ సైతం ఇవ్వకుండా అవమానించారన్నారు.సోనియా గాంధీ,రాహుల్ గాంధీ అగ్రవర్ణాలను, దొరలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన చెందారు.రాహుల్ గాంధీ అధికారంలోకి వచ్చాక కులగణన చేస్తామని అంటున్నాడు,జనాభాలో 56% ఉన్న బీసీ లకు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ,సిడబ్ల్యుసి ,పిసిసి ,డిసిసి ఇతర కమిటీలో కాంగ్రెస్ బి.సి నాయకు ఎందుకు ప్రాధాన్యత కల్పించడం లేదని నిలదీశారు.బీసీల పట్ల వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్న బీజేపీ పార్టీబి.సి ల ఓట్ల కోసమే బి.సి ముఖ్యమంత్రి అని బీజేపీ కొత్త నాటకం మొదలుపెట్టిందనీ అన్నారు.10 సంవత్సరాలుగా అసెంబ్లీ,పార్లమెంట్ లో బి.సీ బిల్లు ప్రవేశపెట్టకుండా బి.సీ లను వంచించింది అని అన్నారు.కేంద్రంలో బి.సి మంత్రుత్వశాఖ ఏర్పాటు చేయకుండా,కులగణన చేయకుండా బి.సి లపై కపట ప్రేమ చూపిస్తుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు బీజేపీ పార్టీ తగిన బుద్ధి చెప్తారని రాజేశ్వర్ యాదవ్ అన్నారు.ఈ సమావేశంలో నాయకులు సత్యనారాయణ,జగదీష్ గౌడ్,బాస్కర్ యాదవ్,సంజీవ్,రాహుల్,సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారం కాంగ్రెస్ పార్టీదే

### కాంగ్రెస్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష

### ఎమ్మెల్యేగా జగదీశ్వర్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం... బిసి సంఘర్షణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష అని.. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు జరుగుతుందని.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీసీ సంఘర్షణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఓ సమావేశంలో అంబాల మహేష్ గౌడ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ను ఈనెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేక గాలులు ఇస్తున్నాయని ఈసారి తప్పకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరగలేదని నీళ్లు, నిధులు నియామకాలలో మోసపూరిత మాటలే తప్ప ఎక్కడ కూడా ప్రజలకు ఉపయోగపడలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేయడమే కాకుండా సుపరిపాలన అందిస్తామని అన్నారు. బిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు అష్ట కష్టాలు పడ్డారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. రాష్ట్రంలో సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అంకులంగా వస్తున్నాయని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేసి వృాఎధా చేసుకోవద్దని సూచించారు.

# మలక్‌పేట్‌లో కాంగ్రెస్‌దే విజయం : కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒకే తాను ముక్కలుమలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మితే, ఎంఐఎం పార్టీ నకిలీ ఓట్లను, తమ స్నేహితులైన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఓట్ల చీలికను నమ్ముకుంటూ రిగ్గింగ్ చేసేందుకు కుట్రలు చేస్తుందని మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపిఇంచారు. ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు కావడంతో చౌని, ఆజంపురా, ఓల్డ్మలక్పేట్, అక్బర్బాగ్, సైదాబాద్, మూసారాంబాగ్ డివిజన్లలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అనంతరం మూసారాంబాగ్ ఎస్బీహెచ్ కాలనీ చౌరస్తాలో భారీ బహిరంగ సభలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అక్బర్ ప్రసగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలక్పేట్ అభివృాఎద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రజలకు పారదర్శకమైన పాలన కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటేస్తే అది ఎంఐఎంకు వేసినట్లేననే సత్యాన్ని గ్రహించి మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని అక్బర్ ప్రజలను కోరారు.నియోజకవర్గాన్ని విద్య, వైద్య, ఉపాధి రంగాలలో అభివృాఎద్ధి చేయడంతో పాటు ప్రతి కాలనీ, బస్తీలో సరైన మౌళిక వసతులు కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీలలో పాదయాత్రలు నిర్వహించడం, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశామని సమయాభావం వల్ల ఎవరినైనా వ్యక్తిగతంగా కలుసుకోలేకపోతే తప్పుగా భావించొద్దని ఆయన ప్రజలను కోరారు. ఎంఐఎం పార్టీని ఓడించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందని ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని, ఈ సారి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఎంఐఎం ఓటమి భయంతో మమ్మిల్ని ప్రచారం చేయకుండా తమ అధికార బలంతో ఎన్నో అడ్డంకులు సృాఎష్టించిదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్ముకొని ప్రచారం చేస్తే ఎంఐఎం పార్టీ దొంగ ఓట్లను నమ్ముకుంటుందని ఆరోపించారు. తమ నకిలీ ఓట్లతో రిగ్గింగ్ చేసేందుకు అధికార బలాన్ని ఉపయోగించి బుధ, గురువారాలలో ఎంఐఎం గుండాలు ఇంకా రెచ్చిపోతారని, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు జాగ్రత్తగా ఉండాలన్నారు. దమ్మున్న నాయకుడు- అక్బర్ను అశ్వీరదించండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం పార్టీని ఢీకొనే దమ్మున్న కాంగ్రెస్ నాయకుడు మీ ముందున్నాడని, ప్రతి ఒక్కరు ఓటుతో అతనిని అశీర్వదించాలని కోరారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు అందరికి తెలుసని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్లు ఓట్లు చీల్చి ఎంఐఎంను గెలిపించేందుకు ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తుంటాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మైనార్టీలు కాంగ్రెస్ వైపున్నారని,ఈ నిజాన్ని ఎంఐఎం గుర్తించి మెజార్టీ వర్గానికి చెందిన ఓట్లను భారీగా చీల్చేందుకు కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రమంతా మార్పు కోరుకుంటున్నారని, మలక్పేట్ ప్రజలు కూడా మలక్పేట్లో ఎంఐఎంను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనే నిర్ణయానికి వచ్చారన్నారు. ఈ సమావేశంలో నాయకులు బాలకృాఎష్ణయాదవ్, గంట కృాఎష్ణ, లింగాల శ్రీనివాస్గౌడ్, బద్దం సురేందర్రెడ్డి, పోలం రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లా శంకర్‌ను అభినందించిన పవన్ కళ్యాణ్

**-జనసేన ప్రచారంలో కొల్లా శంకర్ కీలకం -ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నైజం -అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ప్రచారం -అందరిని కలుపుకొని ప్రయాణం -పవన్ కళ్యాణ్ కలిసినా అభ్యర్థి గెలిపిస్తానని హామీ -నిరంతరం జనసేన గెలుపే లక్ష్యంగా ప్రచారం**

కె పి హెచ్ బీ కాలనీ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జనసేన మిత్రపక్షాల అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తరుణంలో జనసేన అభ్యర్థికి జనసేన నాయకులు కొల్లా శంకర్ పూర్తి మద్దతు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలోనే కీలక ప్రాంతమైన కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన పటిష్టతకు తీవ్రంగా కృాఎషి చేసిన కొల్లా శంకర్ జనసేన ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నిరంతరం ఏళ్ల తరబడి శ్రమించారు. ఆయన కృాఎషి ఫలితంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి ప్రతిష్టాత్మక కూకట్ పల్లి నియోజకవర్గాన్ని పోటీ చేయడానికి నిర్ణయించుకున్నారు. అయితే ఈ నియోజకవర్గం నుండి బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు అన్ని తానే దిక్కై అన్న విధంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఒకవైపు జనసేనను కదిలిస్తూనే మరోవైపు కొల్లా శంకర్ భారతీయ జనతా పార్టీ శ్రేణులను మమేకం చేస్తూ జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విజయానికి అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. సభలు, సమావేశాలు, విలేకరుల సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ఇంటింటికి ప్రచారం, పాదయాత్రలు చేస్తూ జనసేన గ్రాఫ్ పెంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న శ్రమ అద్వితీయంగా కొనసాగుతోంది. జనసేన ను ముందుకు తీసుకెళుతున్న తరుణంలో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన నాయకులు కొల్లా శంకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కొల్లా శంకర్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం



కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో జనసేన ను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా ఆమోదం ద్వారా ప్రజలకు సేవలు అందించే దిశగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థి ఉమా రెడ్డి ప్రేమ్ కుమార్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నేతృాఎత్వంలో జనసేన తెలంగాణ రాష్ట్రంలో సైతం రాబోయే ఎన్నికల్లో బోని చేసి జనసేన ప్రతిష్టతను కాపాడుకుంటుందని తెలిపారు. జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలువు కోసం కృాఎషి చేస్తున్న మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

**-తెలుగు భాషా అభిమానులందరూ ఆహ్వానితులే -ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతి పెద్ద సాహిత్య సాంస్కృాఎతిక సామాజిక సేవాసంస్థ శ్రీ శ్రీ కళా వేదిక ప్రతి నెలా సాహితీ ప్రభంజనంలో భాగంగా డిసెంబర్ నెలలో 16,17 తారీఖులలో తాడేపల్లిగూడెంలో 30 గంటల 30నిముషాల 30 సెకన్ల పాటు నిరంతరాయంగా శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లిరమావతి ఆధ్వర్యంలో జరుగబోయే ప్రపంచ తెలుగు సాహిత్య-కళా ఉత్సవాలు యొక్క బ్రోచర్ ని తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి ,ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్ గారు అంతర్వేదిలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయ సన్నిధిలో కార్తీక పౌర్ణమి రోజున కుటుంబ సమేతంగా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఆయనకు 9 సంవత్సరాల క్రితం తన సాహితీ ప్రస్థానం ఈ అంతర్వేదిలోనే ప్రారంభం అయ్యిందని ,ఇక్కడే ఆయనకు పలుమార్లు ఎన్నో సత్కారాలను అందుకున్నారని .వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో కూడా ఆయన పేరు న తొలినమోదు కూడా ఇక్కడే జరిగిందని సంతోషాన్ని వ్యక్తపరిచారు .అలానే కత్తిమండప్రతాప్ గారితో శ్రీ శ్రీ కళావేదిక సంస్థలో అయన ప్రయాణాన్ని కొనసాగిస్తూ నేడు శ్రీ శ్రీ కళావేదిక కార్యక్రమానికి సంబందించిన బ్రోచర్ ను అంతర్వేదిలో స్వామి వారి సన్నిధిలో ఆవిష్కరణ చేయటం తాను ఎంతో అదృాఎష్టంగా భావిస్తూ ,తెలుగు భాషాభిమానులందరూ ఈ కార్యక్రామనికి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు . తెలుగు భాషాభివృాఎద్ధికి ,ఔనత్యానికి శ్రీ శ్రీ కళావేదిక ఎప్పుడూ కృాఎషి చేస్తుందని ,ఎందరో కవులను ,కళాకారులను శ్రీ శ్రీ కళావేదిక ప్రోత్సాహాన్ని అందిస్తూ వారికి అండగా ఉంటుందని ఇటువంటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకుంటూ సాహిత్యరంగంలో రాణించాలని పిలుపునిచ్చారు.

# మన ఓటు.. మన భవిష్యత్తు..

**కెపిహెచ్‌బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈనెల 30వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని.. ఓటు అనేది మన భవిష్యత్తును నిర్ణయించేదని.. మనం ఎన్నుకున్న నాయకుల ద్వారా మన పరిపాలన సుభిక్షంగా సాగేలా చూసుకోవాలని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లుగా జరిగిన అభివృాఎద్ధిని ప్రస్తావిస్తూ అభివృాఎద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో ప్రతిష్టాత్మక పనులను కేవలం 10 ఏళ్లలో చేసి చూపించారని తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు వేలకోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గం అభివృాఎద్ధి చేశారని అన్నారు .ఈ సందర్భంగా తిరిగి మళ్లీ ప్రజలు ఆలోచించి అభివృాఎద్ధికి పట్టం కడతారని ఆశిస్తున్నానని అన్నారు.. అందుకే అందరం కారు గుర్తుపై ఓటు వేసి మాధవరం కృాఎష్ణారావుని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని పిలువునిచ్చారు.

## ఎన్నికల నేపథ్యంలో మద్యం షాపులు బంద్ చేయాలి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నవంబర్ 30 వరకు మద్యం షాపులు తెరవకూడదని సికింద్రాబాద్ యూనిట్స్ ఎక్సైజ్ సూపరిం డెంట్ పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎస్ హెచ్ ఓ కె.గీతతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ వై జంక్షన్ లో ఉన్న అమెజాన్ లిక్కర్ షావును దగ్గరుండి మూసి వేయించారు. అంతేకాకుండా బెల్టు షావులను అక్రమంగా నడిపిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ పరిధిలో ఉన్న వైన్ షావులన్నింటిని సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. అధికారులు ఎన్నికల అయ్యేంతవరకు తమ పరిధిలోని వైన్ షావులు ,బెల్టు షావు నిర్వాహకులను పరిశీలిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. షావు బందు చేసి, రహస్యంగా మందు అమ్మితే వారి లైసెన్స్ రద్దు చేయబడుతుందని సూపరిండెంట్ ప్రకటించారు.

## సికింద్రాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి

**చివరి రోజు జోరుగా అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పాదయాత్ర**





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ మంగళవారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని చిలకలగూడా, సీతాఫలమండి, వారాసి గూడా, కౌసర్ మసీదు, అంబర్ నగర్, సంజీవ్ పురం, అశోక్ నగర్, ప్రాంతాల్లో స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డబ్బులు పంపిణీ చేసి గెలిచేందుకు ఓటర్సను ఆర్థిక, మరియు మద్యంతో ప్రలోభాలకు గురి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు పేదల యొక్క అభివృద్ధికి సోపానాలు అన్నారు. సికింద్రాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి లేకుండా కుటుంబ పాలనలో నిర్వీర్యం చేసి కనీసం స్థానిక కార్పొరేటర్ కు హక్కులు కూడా లేవని ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఓటు వేయాలని అడగటం సిగ్గుచేటు అన్నారు. ఆలోచించి స్థానికుడైన తనకు ఓటు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, అనిల్ కుమార్, జయరాజ్, షకీల్ ఖాన్, కొండల్ వెంకటేశ్వర్ రావు, వహిద్, కంపెల్లి శ్రీనివాస్, శిల్ప చారి, కాంగ్రెస్, టిడిపి, టీఎస్ జేఏసీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హద్దు దాటితే ఎవరినైనా సరే ఉపేక్షించేది లేదు ఎస్సై వెంకట్ రెడ్డి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి తేది: 04.12.2023 సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కావున 5, గురు మంది కంటే ఎక్కువ వ్యక్తులు ఒక చోట గుమిగూడటం గానీ,తిరగటం గానీ నిషేదం, ఉంటుంది కాబట్టి ఎక్కడ కూడా ఎలాంటి జెండాలు,పార్టీ గుర్తు కండువాలు వేసుకొరాదు. పోలింగ్ కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దు తేది:30.11.2023 నాడు ఓట్లు వేసే రోజు ఓటర్లను ప్రభావితం చేయడానికి రాజకీయ పార్టీ బ్యానర్లు లేదా లోగోలతో షామియానా, పందల్ మొదలైన నిర్మాణాలను ఏర్పాటు చేయకూడదు. పోలింగ్ రోజు ఎవరైనా తాగి పోలింగ్ బూతు లోకి వచ్చిన మరియు ,ఇతరులకు ఇబ్బంది చేస్తే తాట తీస్తాం.ఒక సారి ఓటు వేసిన తర్వాత మళ్లీ 100 మీటర్ లోపలికి పదే పదే వెళ్ళిన చర్యలు తప్పవు పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే ఏదైనా మండే పదార్థాలు ఉదాహరణకు టపాకాయలు మరియు సెల్ ఫోన్స్,ఇతర వస్తువులు పోలీంగ్ స్టేషన్ సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న ఇండ్ల యజమానులు, రాజకీయ పార్టీలకు చెందినవారైన బయటి వ్యక్తులను ఎవ్వరిని అనుమతించకూడదు. ఓటర్లను ఎవ్వరు కూడా ప్రలోభపెట్టకూడదు, భయభ్రాంతులకు గురిచేయవద్దు. ప్రామిస్ వంటి ఒట్టు చేయించరాదు. ఎవరైన పై విధంగా చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడునుఓటింగ్ నేపద్యంలో తేది:28.11.2023 సాయంత్రం 5 గంటల నుండి తేది 30.11.2023 వరకు, అదేవిధంగా తేది 03.12.2023 కౌంటింగ్ రోజు కూడా వైన్స్ షాపులు, కల్లు దుకాణాలు మూసి వేయాలి. ఏ రాజకీయ పార్టీ వారు ఏ వ్యక్తులు కూడా ఓటర్లను ఓటింగ్ కేంద్రాలకు వాహనాలలో తరలించరాదు, ట్రాన్స్ పోర్ట్ చేయరాదు. కావున తేది:28.11.2023 సాయంత్రం 5 గంటల నుండి తేది: 04.12.2023 ఉదయం 6 గంటల వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు

# భారీ జనం మధ్య చిట్కూల్ గ్రామంలో ప్రచారం నిర్వహించిన నీలం మధు.









పటాన్ చెరు నియోజకవర్గం బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ చిట్కూల్ గ్రామంలో ప్రచారం లో పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఎలా అయితే చిట్కూల్ గ్రామంని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానో తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత పటాన్ చెరు నియోజకవర్గంని కూడా దేశానికి ఆదర్శంగా అభివృధి చేస్తానని నీలం మధు అన్న పది భరోసాలతో అన్ని వర్గాల ప్రజలు అభివృధి చెందుతారని తెలిపారు ప్రజలందరి ఆశీర్వాదంతోనే ఇదంతా సాధ్యమైందని నీలం మధు గెలిస్తే పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలంతా గెలిచినట్టు అని తెలిపారు నవంబర్ 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో అందరు సీరియల్ నెంబర్ 5 ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ కార్యకర్తలు, ఎన్.ఎం.ఆర్ యువసేన కార్యకర్తలు,నీలం మధు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి లేదు: తూర్పు జయ రెడ్డి

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలో ఎన్నికల ప్రచారం చివరి రోజు ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సంగారెడ్డిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జయ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డికి మద్దతుగా పాత బస్టాండ్ వద్ద బహిరంగ సభ మంగళవారం నిర్వహించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ హాయం లోనే మంజీరా జిల్లాలు, ఐఐటి, కలెక్టరేట్, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాల వచ్చాయని చెప్పారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూపాజీ అనంత కిషన్ కౌన్సిలర్లు రాజు షఫీ ఉదయ భాస్కర్ నాగరాజు మహేష్ కిరణ్ సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాశీ శివాలయంలో ప్రత్యేక పూజలు

## నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్ మేజర్ న్యూస్:మెదక్ నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి విజయం సాదించాలంటూ మెదక్ పట్టణంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశీ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మెదక్ బీఆర్ ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా 31 వార్డు పెద్ద బజార్ లో నెలకొల్పిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశీ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయం సాధించిన అనంతరం ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సోమ కృష్ణ,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ సాంగ కృష్ణ, వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, శ్రీకాంత్, ఆనంద్ బాబు తో పాటు కమిటీ సభ్యులు ఉన్నారు.

# తెలంగాణా రాష్ట్రం తెచ్చింది అభివృద్ధి చేసింది

## ముఖ్యమంత్రి కెసిఆర్ : బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి.



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:తెలంగాణా రాష్ట్రం తెచ్చింది అభివృద్ధి చేసింది ముఖ్యమంత్రి కెసిఆర్ అని బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.మంగళవారము రోజున దుబ్బాక నియోజక వర్గ కేంద్రము లో జరిగిన తెలంగాణా తల్లి విగ్రహాము వద్ద సాయంత్రం జరిగిన రోడ్ షో లోపాల్గొని మాట్లాడారు.కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. బి జె పి పార్టీ ఎమ్మెల్యే రఘునందన్ రావు గెలిసి ఈ దుబ్బాక నియోజక వర్గంలో ఏమి అభివృద్ధి చేశాడో మీ అందరికి తెలుసు అన్ని అభివృద్ధి పనులు చేసింది నేనే అని గొప్పలు చెప్పుకుంటున్న రఘునందన్ రావు కు తగిన విధంగా ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ నెల 30నజరిగే ఎన్నికలలో కెసిఆర్ ముఖ్యమంత్రి కె పి అర్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. నేను దుబ్బాక అభిపృది కోసం పని చేస్తున్నాను నాకు డబ్బులు అవసరం లేదని అన్నారు.ప్రజలకోసమే పని చేస్తానని తెలిపారు.ఎవ్వరికీ నేను అన్యాయం చేయలేదని ప్రజలే ముఖ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ వనిత సతీష్ రెడ్డి కార్తీక కౌన్స్ లర్లు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

